ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:87 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | సోమవారం, నవంబర్ 2, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు..

మంత్రి సీతక్క కీలక నిర్ణయం

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు.రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణం

- కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని కేడర్‌కు సూచన
- వృద్ధులు, వికలాంగులను పోలింగ్ కేంద్రాలకు తరలించాలని పిలుపు
- ప్రత్యర్థులు రెచ్చగొట్టినా సంయమనం పాటించాలని హితవు
- గతంలో కనీవినీ ఎరుగని స్ఫూర్తితో ఎన్నికలు జరుగుతున్నాయని వ్యాఖ్య



అమరావతి, ట్రైనెట్ న్యూస్:రాష్ట్రంలో నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సరళిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి పార్టీల ముఖ్య నేతలు, శ్రేణులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ తీరుతెన్నులను సమీక్షిస్తూ, పోలింగ్ శాతం పెంచేందుకు పలు కీలక సూచనలు చేశారు.టెలీకాన్ఫరెన్సులో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. "గతంలో జరిగిన ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇంతటి స్ఫూర్తి కన్పించలేదు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు ఓట్లు

మిగతాది 2లో


రాబోయే 48 గంటలు కీలకం..



- రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు
- విద్యార్థుల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- పాఠశాలల్లో మొదటి పీరియడ్ తర్వాత గేట్లు మూసివేయాలని నిర్ణయం
- బాలికను సొంత కూతురిలా చూసుకుంటామని కుటుంబానికి భరోసా
- నిందితుడిపై కఠిన చర్యలు

మిగతాది 2లో

ముంచుకొస్తున్న 'మురసు' తుపాను..



మిగతాది 2లో

- నెల్లూరుకు 630 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా రూపాంతరం

దమ్ముంటే చర్చకు రండి..



- ఇండియా కూటమికి అమిత్ షా సవాల్
- ఓటర్ల జాబితాపై చర్చకు సిద్ధమన్న అమిత్ షా
- నేడు సీఈసీపై ప్రతిపక్షాల 'పబ్లిక్ ఇంపీచ్‌మెంట్' కార్యక్రమం

మిగతాది 2లో



రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి అక్రమాలే

మున్సిపల్ పోలింగ్ చాలావరకు ప్రశాంతం..

- నివేదికల తర్వాతే రీపోలింగ్‌పై నిర్ణయం: ఎస్ఈసీ పునేఠా
- రాష్ట్రంలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్
- ఎస్ఈసీ అనిల్ పునేఠా ప్రెస్ మీట్

అమరావతి,ట్రైనెట్ న్యూస్:పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని ఘటనలు జరిగాయని వెల్లడి విజయవాడలో పోలింగ్ ఆలస్యం కావడంతో సమయం పొడిగింపు అధికారుల నుంచి నివేదికలు వస్తేనే



మిగతాది 2లో

మూడేళ్లు గడుస్తున్నా ఆ పనులు ముందుకు కదలడం లేదు

- కొడంగల్‌లో డీకే అరుణ
- పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల పనులు ఎక్కడివక్కడే ఉన్నాయన్న డీకే అరుణ
- పరిహారం ఇవ్వకుండా ఇళ్లు ఖాళీ చేయించడంపై సీఎంకు ప్రశ్న

మిగతాది 2లో

తాను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందనుకుంటారని వెల్లడి

- రీపోలింగ్ కు డిమాండ్
- పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు
- ఓటు వేయనన్న జగన్
- రీపోలింగ్ జరిపితేనే ఓటు వేస్తానని స్పష్టీకరణ
- ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వ్యాఖ్యలు

అమరావతి, ట్రైనెట్ న్యూస్:కడప జిల్లా పులివెందులలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ అధినేత జగన్ తన ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. పులివెందుల లో ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామికంగా మారిందని, అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రీపోలింగ్ నిర్వహిస్తేనే తాను ఓటు వేస్తానని స్పష్టం చేశారు.పులివెందులలోని పోలింగ్ కేంద్రానికి వచ్చిన జగన్, అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను ఓటు వేయను. ఒకవేళ నేను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందని, అంతా సవ్యంగా ఉందని ప్రజలు అనుకుంటారు. కానీ ఇక్కడ

ఓటర్ల పేర్ల తొలగింపు దేశద్రోహంతో సమానం..

ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను పదవి నుంచి తొలగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత తమ పోరాటం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు."జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ" అంటూ ప్రధానిని ఉద్దేశించి హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ లేకపోతే మోదీ ప్రధాని,



మిగతాది 2లో

మిగతాది 2లో

- 'జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ'.. ఢిల్లీ సభలో రాహుల్ గాంధీ హెచ్చరిక!
- జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి జైలుకు పంపిస్తామన్న రాహుల్
- 'ఆయన తర్వాత మీ వంతే' అంటూ ప్రధానికి హెచ్చరిక
- 2024 ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ

ఓటర్ల పేర్ల తొలగింపు దేశద్రోహంతో సమానం..

మొదటి పేజీ తరువాయి

ఇండియా కూటమి ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో నేడు (ఆదివారం) భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు వేలాదిమంది ప్రజలు తరలివస్తారన్న అంచనాల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు అసాధారణ రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఈ సభకు సుమారు 40,000 నుంచి 50,000 మంది హాజరవుతారని పోలీసులు అంచనా వేస్తున్నారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 3,500 నుంచి 4,000 మంది ఢిల్లీ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) సిబ్బందిని మోహరించారు. సభా ప్రాంగణాన్ని 14 జోన్లుగా విభజించి, ప్రతి జోన్‌ను ఏసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఉంచారు. మొత్తం భద్రతను అడిషనల్ డీసీపీ ర్యాంకు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. 250కి పైగా హై-డెఫినిషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో మైదానం పరిసరాలను నిరంతరం గమనిస్తున్నారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ శనివారమే రాంలీలా మైదానం, పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు.సభకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అనుమతి ఉందని, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని పోలీసులు నిర్వాహకులకు స్పష్టమైన షరతులు విధించారు. తాగునీరు, టాయిలెట్ వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ సభ కారణంగా మధ్య ఢిల్లీలో ట్రాఫిక్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. రాజ్‌ఘాట్, ఢిల్లీ గేట్, ఐటీవో, అజ్మేరీ గేట్ సహా 10 ప్రాంతాల్లో



దారి మళ్లింపులు ప్రకటించగా, 11 ప్రధాన రహదారులపై రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. బహదూర్ షా జఫర్ మార్గ్, జవహర్ లాల్ నెహ్రూ మార్గ్, బారాఖంబా రోడ్ వంటి కీలక మార్గాల్లో ప్రయాణించే వారు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. అయితే, సమీపంలోని ఎల్ఎన్‌జేపీ, జీబీ పంత్ ఆసుపత్రులకు వెళ్లే అంబులెన్సుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేశారు.

మరోవైపు, దీపావళి పండుగ సీజన్‌లో ఈ సభ వల్ల తమ వ్యాపారానికి నష్టం వాటిల్లుతుందని స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ర్యాలీకి తెలంగాణ నుంచి వచ్చే కార్యకర్తల కోసం రవాణా, పార్కింగ్ ఏర్పాట్లను ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి పర్యవేక్షించారు. అమిత్ షా హోంమంత్రి అయ్యేవారు కాదని వ్యాఖ్యానించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా కూడా ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు.2024 ఎన్నికల తర్వాత దేశంలోని 15 శాతం మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని రాహుల్ పేర్కొన్నారు. ఆ ఎన్నికలు చట్టవిరుద్ధంగా జరిగాయని, ప్రజల తీర్పును దొంగిలించారని ఆరోపించారు. ఓటర్ల పేర్ల తొలగింపు దేశద్రోహంతో సమానమని, ఇది అత్యంత తీవ్రమైన కేసుల్లో ఒకటని అభివర్ణించారు. ఈ ఆరోపణలకు ఎన్నికల సంఘం వెల్లడించిన గణాంకాలే ఆధారమని చెప్పారు.దేశ సంపద కొంత



మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని రాహుల్ విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు తగిన ప్రతిఫలం దక్కాలని, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రావాలని అన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులకు హక్కులు దక్కడం లేదని ఆరోపించారు. దేశం ఇద్దరు ముగ్గురు సంపన్నుల సొత్తు కాదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని స్పష్టం చేశారు.అందరూ స్వేచ్ఛగా జీవిస్తూ, తమ కష్టానికి తగిన ఫలితం పొందే భారతదేశం కావాలని ఆకాంక్షించారు. తనకు మతం కంటే ప్రతి భారతీయుడి గొంతుకే ముఖ్యమని చెప్పారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లపై తనకు వ్యక్తిగత ద్వేషం లేదని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయబోమని అన్నారు. ప్రేమ, అహింస మార్గంలోనే పోరాడతామని, అయితే రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి మాత్రం అనుమతించబోమని హెచ్చరించారు.ఈ ఆందోళన ఏ ఒక్క పార్టీ కోసం కాదని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసమని ఇండియా కూటమి నేతలు చెబుతున్నారు. మరోవైపు, ఎన్నికల సంఘం మాత్రం ఓటర్ల జాబితా సవరణలో అనర్హులు, మరణించినవారు, వేరే ప్రాంతాలకు వెళ్లిపోయినవారు, నకిలీ పేర్లను గుర్తించి తొలగిస్తున్నామని వివరిస్తోంది. సవరణలో గుర్తించిన 13.39 కోట్ల పేర్లన్నీ అర్హులైన ఓటర్ల తొలగింపుగా భావించరాదని స్పష్టం చేసింది. పేర్లు తొలగించిన, అర్హులైన ఓటర్లు నిబంధనల ప్రకారం మళ్లీ నమోదు చేసుకోవచ్చని తెలిపింది.

ఎన్నికలు ప్రశాంత వాతావరణం

మొదటి పేజీ తరువాయి

వేసేందుకు బారులు తీరడం శుభపరిణామం" అని ఆయన అన్నారు.అదే సమయంలో, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని నేతలకు సూచించారు. "కొంత మంది వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించి, సమన్వయంతో కేంద్రాలకు తీసుకురావాలి. ఎన్నికల నిబంధనలను పాటిస్తూనే పోలింగ్ శాతం పెరిగేలా చూడాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కూటమి శ్రేణులకు చంద్రబాబు పలు జాగ్రత్తలు సూచించారు. "ప్రత్యర్థులు రెచ్చగొట్టేలా కుట్ర కోణంలో వ్యవహరిస్తారు. మన శ్రేణులు సంయమనం పాటించాలి. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే ఎన్నికల అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

మూడేళ్లు గడుస్తున్నా ఆ పనులు ముందుకు కదలడం లేదు

మొదటి పేజీ తరువాయి

| పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్

అమరావతి, ట్రైనెట్ న్యూస్:తెలంగాణ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని ఆమె ఆరోపించారు. కొడంగల్‌లోని పున్నంచంద్ లాహోటి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు నెట్టెంపాడు, కల్వకుర్తి, గట్టు లిఫ్ట్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ సమస్యను పరిష్కరించి రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ భూములను విక్రయించడమేంటని ఆమె మండిపడ్డారు.కొడంగల్‌లో రోడ్డు విస్తరణ పనుల కోసం ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ముందుగా నష్టపరిహారం చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. పరిహారం ఇవ్వకుండా వారిని ఎలా ఖాళీ చేయిస్తారని ముఖ్యమంత్రిని ఆమె నేరుగా ప్రశ్నించారు.

రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి అక్రమాలే

మొదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. పులివెందులలో ఎన్నికలు రద్దు చేసి, రీపోలింగ్ పెడితేనే వచ్చి ఓటేస్తాను. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలకు తెలియాలి. ఇవాళ ఓటు పోతుంది.. రేపు మీ ఆస్తులే పోతాయి. ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులు చంద్రబాబు చేతిలో తోలుబొమ్మలు" అని ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందన్న జగన్

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని దాదాపు 80 పోలింగ్ బూత్‌లకు గాను, 70కి పైగా బూత్‌లలోకి తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ కార్యకర్తలు రానివ్వలేదని జగన్ ఆరోపించారు. తెల్లవారుజాము నుంచే టీడీపీ వర్గీయులు బూత్‌లను తమ ఆధీనంలోకి తీసుకున్నారని, ఓటర్లను అడ్డుకుని, ఓటరు స్లిప్పులు లాక్కున్నారని మండిపడ్డారు. కొన్నిచోట్ల ఓటర్లను వెనక్కి పంపి, వారి ఓటు ముందే పడిపోయిందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమ పార్టీ ఏజెంట్ సునందపై దాడి చేయడం



తో ఆమె చేతికి గాయమైందని తెలిపారు.ఈ దౌర్జన్యాలపై పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన తమ పార్టీ నేతలు, అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేశారని జగన్ ఆరోపించారు. ఘటనలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులపై కూడా దాడులు జరిగాయని విమర్శించారు.

ఆర్వో కార్యాలయం ఎదుట దీక్ష

పోలింగ్ కేంద్రం నుంచి నేరుగా రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయానికి చేరుకున్న జగన్, తమ పార్టీకి చెందిన సుమారు 70 మంది పోలింగ్ ఏజెంట్లతో కలిసి అక్కడే బైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. జరిగిన అక్రమాలు, దౌర్జన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో సహా ఆర్వోకు ఆయన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "ఈ ఎన్నికల నిర్వహణ తీరు చూస్తే వ్యవస్థలో సంస్కరణలు ఎంత అవసరమో అర్థమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎవరి చేతుల్లో ఉందో అందరికీ తెలుసు" అని వ్యాఖ్యానించారు. తాను ఒక్క పిలుపు ఇచ్చి ఉంటే ఎన్నికలు ఆగిపోయేవని, కానీ ప్రజాస్వామ్య నిబంధనలకు గౌరవం ఇచ్చి సంయమనం పాటించానని అన్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్క అధికారి భవిష్యత్తులో విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి అక్రమాలే జరిగాయని వైసీపీ నేతలు ఆరోపించారు.

మున్సిపల్ పోలింగ్ చాలావరకు ప్రశాంతం..

మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేసిన పునేఠా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ స్వల్ప ఘటనలు మినహా చాలావరకు ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ కుమార్ పునేఠా వెల్లడించారు. పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని హింసాత్మక ఘటనలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నుంచి నివేదికలు అందిన తర్వాత రీపోలింగ్‌పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 48.03 శాతం పోలింగ్ నమోదైందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ సరళిని వివరించారు.పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించామని, ఉదయం నుంచి శ్రీకాకుళం, పల్నాడు, కడప సహా పలు జిల్లాల నుంచి వివిధ పార్టీల ప్రతినిధులు వచ్చి ఫిర్యాదులు అందజేశారని పునేఠా తెలిపారు. "ఉదయం 13,500 కెమెరాల ద్వారా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షించాం. ప్రత్యేకించి పల్నాడు, అనంతపురం జిల్లాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందాయి. లా అండ్ ఆర్డర్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మూడు రోజుల క్రితమే కలెక్టర్లు, ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రశాంత వాతావరణం ఉంటేనే ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుంటారు" అని ఆయన అన్నారు.

రాబోయే 48 గంటలు కీలకం..

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను పటిష్టం చేసే దిశగా ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి పాఠశాలలో మొదటి పీరియడ్ ప్రారంభమైన వెంటనే తప్పనిసరిగా గేట్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఓ పాఠశాలలోకి చొరబడిన యువకుడు పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన దారుణ ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఈ పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల రక్షణకే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.ఆదివారం మధ్యాహ్నం బెంగళూరులోని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఉన్న మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని మంత్రి లోకేశ్ పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

ముంచుకొస్తున్న 'మురసు' తుపాను..

| నెల్లూరు-నర్సాపురం మధ్య తీరం దాటనున్న తుపాను

| తీరం దాటే సమయంలో గంటకు 120 కి.మీ వరకు గాలుల వేగం

| ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరాలకు తుపాను హెచ్చరిక

ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా మారింది. దీనికి 'మురసు' అని నామకరణం చేయడం తెలిసిందే. ప్రస్తుతం ఇది ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తుండటంతో, దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాలకు వాతావరణ శాఖ తుపాను హెచ్చరికలు జారీ చేసింది. ఈ తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, పెను గాలులు సంభవించే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.ఆదివారం ఉదయం 11:30 గంటల సమయానికి ఈ తుపాను నైరుతి, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 560 కిలోమీటర్లు, నెల్లూరుకు 630 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 640 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 660 కిలోమీటర్ల దూరంలో ఇది కేంద్రీకృతమై ఉన్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 23 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తోంది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, 'మురసు' తుపాను రానున్న 24 గంటల్లో మరింత బలపడి నవంబర్ 2వ తేదీ ఉదయం నాటికి తీవ్ర తుపానుగా మారనుంది. అనంతరం వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 2వ తేదీ రాత్రి 11.30 గంటల నుంచి తెల్లవారుజాము 4:00 గంటల మధ్య దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉంది. నెల్లూరు, నర్సాపురం మధ్యలో ఇది తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు.తీరం దాటే సమయంలో 'మురసు' తీవ్ర తుపాను రూపంలో ఉంటుందని, గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం గంటకు 120 కిలోమీటర్లకు చేరుకోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

దమ్ముంటే చర్చకు రండి..

మొదటి పేజీ తరువాయి

| వర్షం కారణంగా శుక్రవారం నాటి కార్యక్రమం శనివారానికి వాయిదా

| 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపిస్తున్న విపక్షాలు

| నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో 'చలో ఢిల్లీ' ర్యాలీకి పిలుపు

ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్: ఓటర్ల జాబితా వివాదంపై పార్లమెంటులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దామని, దమ్ముంటే రావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై ఇండియా కూటమి 'పబ్లిక్ ఇంపీచ్‌మెంట్' (ప్రజా అభిశంసన) కార్యక్రమం నిర్వహించ తలపెట్టిన తరుణంలో షా ఈ వ్యాఖ్యలు చేశారు.లక్నోలో జరిగిన ఉత్తరప్రదేశ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. "రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లకు నేను ఇక్కడి నుంచే సవాల్ విసురుతున్నా. ఈ అంశంపై పార్లమెంటులో చర్చకు బీజేపీ పూర్తి సిద్ధంగా ఉంది. దాచుకోవడానికి మాకేమీ లేదు" అని షా స్పష్టం చేశారు. పార్లమెంటును సజావుగా నడవనీయకుండా రచ్చ చేస్తూ, వీధుల్లో నిరసనలు చేయడానికి ప్రతిపక్షాలు ఇష్టపడుతున్నాయని ఆయన విమర్శించారు. హరియాణా, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిన తర్వాత, ఓటమిని తట్టుకోలేక ప్రతిపక్షాలు అంపైర్‌పైనే ఆరోపణలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు.మరోవైపు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతీకాత్మక 'ప్రజా అభిశంసన' కార్యక్రమాన్ని ఇండియా కూటమి ఈరోజు (శనివారం) నిర్వహిస్తోంది. వాస్తవానికి శుక్రవారం జరగాల్సి ఉన్నా, ఢిల్లీలో వర్షం కారణంగా ఇది శనివారానికి వాయిదా పడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరగనున్న ఈ కార్యక్రమానికి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షత వహించనున్నారు. ఖర్గే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టనుండగా, రాహుల్ గాంధీ ముగింపు ప్రసంగం చేస్తారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుంచి సుమారు 13 కోట్ల పేర్లను తొలగించారని ప్రతిపక్షాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఇది 'ఓట్ల దొంగతనమే' అని విమర్శిస్తూ, సీఈసీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అమిత్ షా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

ఎన్డీఏ ప్రభుత్వంలో ఏపీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్ష



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రతిభావంతులైన ఆంధ్రప్రదేశ్ ప్రజల కృషి, నైపుణ్యం, అంకితభావంతో రాష్ట్రం సుసంపన్నత దిశగా ముందుకు సాగుతోందని అమిత్ షా పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణం దేశ ప్రగతికి కూడా బలాన్ని చేకూరుస్తోందని అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ, సుభిక్షంగా, సుసంపన్నంగా వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు అమిత్ షా తన సందేశంలో పేర్కొన్నారు.

రాప్తాడు ఘటనలో గాయపడిన విద్యార్థినికి విజయవంతంగా శస్త్రచికిత్సలు

బాలిక ఆరోగ్యం నిలకడగా ఉంది.. PICUకు తరలించిన వైద్యులు: మంత్రి నారా లోకేష్



అమరావతి, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01,

రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినికి నిర్వహించినశస్త్రచికిత్సలన్నీవిజయవంతంగాపూర్తయ్యాయని వైద్యులు వెల్లడించినట్లు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రస్తుతం బాలికను పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఖ్×జఖ)కు తరలించి, వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొన్నారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ చేసిన ప్రార్థనలు ఫలించడం, చికిత్సలో అత్యంత కీలకమైన దశ విజయవంతంగా పూర్తికావడం ఎంతో ఊరటనిచ్చిందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. బాలికకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మణిపాల్ ఆసుపత్రి వైద్య బృందానికి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వైద్యుల కృషి, అందరి ప్రార్థనలతో విద్యార్థిని త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

చిన్నారి మళ్లీ ఆరోగ్యంగా మారి చిరునవ్వులు చిందించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నవంబర్ 5 నుంచి పవిత్రోత్సవాలు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలను నవంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు ఆగమ శాస్త్ర సంప్రదాయాల ప్రకారం నిర్వహించనున్నారు. ఉత్సవాలకు నవంబర్ 4వ తేదీ సాయంత్రం అంకురార్పణతో శ్రీకారం చుట్టనున్నారు.ఆలయంలో ఏడాది పొడవునా జరిగే నిత్య కైంకర్యాలు, పూజాదికాల్లో తెలియక జరిగిన దోషాల నివారణ కోసం పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు ప్రత్యేక హోమాలు, పూజలు, అభిషేకాది క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు నవంబర్ 5న పవిత్ర ప్రతిష్ఠ, రెండో రోజు నవంబర్ 6న పవిత్ర సమర్పణ, చివరి రోజు నవంబర్ 7న మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలిరోజు ఆలయంలోని యాగశాలలో హోమాలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులకు సుమారు రెండు గంటల పాటు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు.

శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారితో పాటు శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు మూడు రోజుల పాటు స్నపన తిరుమంజనం జరగనుంది. ఈ పవిత్ర స్నపన సేవలో చందనం, పసుపు, పాలు, పెరుగు, తేనె తదితర ద్రవ్యాలతో అభిషేకం చేస్తారు. హోమాలు, ఇతర వైదిక కార్యక్రమాలను ఆగమోక్తంగా నిర్వహించి పవిత్రోత్సవాలను ముగించనున్నారు.

గ్రీస్‌లోని సౌదా బేకు ఐఎన్ఎస్ త్రిశూల్

భారత్--గ్రీస్ నౌకాదళాల సహకార బలోపేతానికి పర్యటన

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 1:

మధ్యధరా సముద్రంలో కొనసాగుతున్న మోహరింపులో భాగంగా భారత నౌకాదళ యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ అక్టోబర్ 31న గ్రీస్‌లోని సౌదా బే నౌకాశ్రయానికి చేరుకుంది. ఈ పర్యటన ద్వారా భారత్, గ్రీస్ నౌకాదళాల మధ్య సముద్ర సహకారాన్ని, వృత్తిపరమైన సంబంధాలను మరింత బలోపేతం చేయనున్నారు.

నౌకాశ్రయ సందర్శన సందర్భంగా త్రిశూల్ సిబ్బంది గ్రీస్ నౌకాదళ ఉన్నతాధికారులు, ఏథెన్స్‌లోని భారత రాయబార కార్యాలయ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. వృత్తిపరమైన చర్చలు, పరస్పర నౌకల సందర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

సౌదా బేలోని నేవల్ సపోర్ట్ యాక్టివిటీ కేంద్రం, నాటో మారిటైమ్ ఇంటర్‌డిక్షన్ ఆపరేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లోని సదుపాయాలు, కార్యకలాపాలపై సిబ్బంది అవగాహన పెంపొందించుకోనున్నారు.



అలాగే సౌదా బే యుద్ధ స్మశానవాటికను సందర్శించి అమరులకు నివాళులర్పించనున్నారు. నౌకాశ్రయంలో ఉన్న సమయంలో ఐఎన్ఎస్ త్రిశూల్‌ను సందర్శకుల కోసం అందుబాటులో ఉంచనున్నారు. ఈ పర్యటన ఇరు దేశాల నౌకాదళాల మధ్య పరస్పర అవగాహనను, సహకారాన్ని మరింత పటిష్ఠం చేయనుంది.

తమిళనాడు ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

దేశ ప్రగతిలో రాష్ట్ర ప్రజల కృషి ప్రశంసనీయం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 1

: తమిళనాడు దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పనిచేసే తత్వం, వ్యాపార దక్షత కలిగిన తమిళనాడు ప్రజలు భారతదేశ ప్రగతికి విశిష్ట సేవలందించారని ప్రశంసించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సందేశాన్ని పంచుకున్నారు.

తయారీ, ఆటోమొబైల్, వస్త్ర పరిశ్రమల నుంచి ఎలక్ట్రానిక్స్, అంతరిక్ష సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధి చెందుతున్న నూతన పరిశ్రమల వరకు తమిళనాడు ప్రత్యేక గుర్తింపు సాధించిందని ప్రధాని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, నైపుణ్యం, పారిశ్రామిక ప్రతిభతో రాష్ట్రం దేశ అభివృద్ధికి తోడ్పడుతోందని కొనియాడారు.

తమిళనాడు ప్రజలు తమ సాంస్కృతిక గుర్తింపు, సంప్రదాయాల పట్ల ఎంతో గర్వపడతారని మోదీ తెలిపారు. భారత నాగరికతా ప్రస్థానాన్ని తమిళ సంస్కృతి అనేక విధాలుగా సుసంపన్నం చేసిందని పేర్కొన్నారు.

ఈ ప్రత్యేక సందర్భం తమిళనాడులోని ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం, విజయాలు, నూతన అవకాశాలను తీసుకురావాలని ప్రధాని ఆకాంక్షించారు.



ఓటు చోరీపై రాంలీలా మైదానంలో యుద్ధం చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

ఓటు చోరీ అంశంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రధాని మోదీని ఓడించేందుకు తమ వానరసైన్యం ఢిల్లీకి వచ్చిందని వ్యాఖ్యానించారు. రాంలీలా మైదానంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా యుద్ధం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 13.5 కోట్ల ఓట్లు తొలగించారని, రాబోయే రోజుల్లో మరో 20 కోట్ల ఓట్లుతొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ముఖ్యంగా పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని విమర్శించారు.



మోదీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఓట్ల తొలగింపు కుట్రలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఆ హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.



ఢిల్లీకి వచ్చే రైళ్లను ఆపినప్పటికీ కాంగ్రెస్ శ్రేణులు వెనక్కి తగ్గలేదని, పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారని అన్నారు. ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ చేపట్టిన పోరాటానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

బొగ్గు దిగుమతులు 5.83 శాతం తగ్గుదల

దేశీయ ఉత్పత్తి, సరఫరా బలోపేతంతో తగ్గుతున్న దిగుమతి ఆధారితత

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 1:

దేశంలో బొగ్గు దిగుమతులు తగ్గుముఖం పట్టాయని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆగస్టు 2025లో 111.05 మిలియన్ టన్నులుగా ఉన్న మొత్తం బొగ్గు దిగుమతులు ఆగస్టు 2026లో 104.57 మిలియన్ టన్నులకు తగ్గాయి. దీంతో 6.48 మిలియన్ టన్నులు, అంటే 5.83 శాతం తగ్గుదల నమోదైంది. దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచడం, లభ్యతను మెరుగుపరచడం, సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడానికి చేపడుతున్న చర్యలు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తున్నాయని శాఖ పేర్కొంది.

విద్యుత్ కేంద్రాల బొగ్గు దిగుమతులు 22.77 మిలియన్ టన్నుల నుంచి 21.32 మిలియన్ టన్నులకు తగ్గి, 6.39 శాతం తగ్గుదలను నమోదు చేశాయి. ముఖ్యంగా దేశీయ బొగ్గుతో నడిచే విద్యుత్ కేంద్రాల్లో మిశ్రమ వినియోగం కోసం దిగుమతి చేసుకునే బొగ్గు పరిమాణం గణనీయంగా తగ్గింది. ఈ దిగుమతులు 4.64 మిలియన్ టన్నుల నుంచి 3 మిలియన్ టన్నులకు పడిపోయి, 35.23 శాతం తగ్గుదల నమోదైంది.

అయితే, ప్రధానంగా దిగుమతి బొగ్గుతోనే పనిచేసే విద్యుత్ కేంద్రాల దిగుమతులు స్వల్పంగా పెరిగాయి. గత ఏడాది ఆగస్టులో 18.13 మిలియన్ టన్నులుగా ఉన్న ఈ దిగుమతులు ఈ ఏడాది ఆగస్టులో 18.31 మిలియన్ టన్నులకు చేరాయి. ఇందులో 0.98 శాతం వృద్ధి నమోదైంది.



దేశ మొత్తం బొగ్గు వినియోగంలో దిగుమతి బొగ్గు వాటా కూడా తగ్గింది. ఆగస్టు 2025లో 21.20 శాతంగా ఉన్న ఈ వాటా ఆగస్టు 2026లో 19.30 శాతానికి పరిమితమైంది. అంటే 1.90 శాతం పాయింట్ల తగ్గుదల నమోదైంది.

ఉక్కు పరిశ్రమకు కీలక ముడిసరుకైన కోకింగ్ బొగ్గు దిగుమతులు 28.49 మిలియన్ టన్నుల నుంచి 27.30 మిలియన్ టన్నులకు తగ్గాయి. ఈ విభాగంలో 4.18 శాతం తగ్గుదల నమోదైంది. దేశీయ నిల్వల నాణ్యత, లక్షణాల పరిమితుల కారణంగా ఉక్కు పరిశ్రమ ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా కోకింగ్ బొగ్గు దిగుమతులు కొనసాగుతున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది.

దేశీయ బొగ్గు ఉత్పత్తి, తరలింపును పెంచడంతోపాటు గనుల నుంచి ప్రధాన రవాణా వ్యవస్థ వరకు అనుసంధానాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించినట్లు తెలిపింది. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైల్వే మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలతో సమన్వయంతో సకాలంలో సరిపడా సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.

విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలగకుండా బొగ్గు లభ్యతను నిర్ధారిస్తూ, సాధ్యమైన మేరకు దిగుమతి ఆధారితతను తగ్గించేందుకు ఉత్పత్తి, రవాణా సామర్థ్యం, సరఫరా వ్యవస్థ, నాణ్యత నిర్వహణను మరింత మెరుగుపరుస్తామని బొగ్గు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది

రేపటి నుంచి సిక్కింలో కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ పర్యటన

పీఎంఎంఎస్‌వై కింద రూ.3.75 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 1:

కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ నవంబర్ 2, 3 తేదీల్లో సిక్కింలోని గ్యాంగ్‌టక్, మంగన్ జిల్లాల్లో పర్యటించనున్నారు. మత్స్యరంగ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడంతోపాటు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద రూ.375 లక్షల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు.

ఈ పర్యటనలో సేంద్రీయ చేపల పెంపకానికి సంబంధించిన ప్రామాణిక నిర్వహణ విధానాన్ని (ఎస్‌వోపీ) విడుదల చేయనున్నారు. చేపల పెంపకందారులతో ముఖాముఖి నిర్వహించి, వారి అవసరాలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకోనున్నారు. మత్స్య రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, ముఖ్యమంత్రి మత్స్య ఉత్పాదన్ యోజన కింద చెక్కులను పంపిణీ చేయనున్నారు.మంగ్‌షిలాలోని సజీవ చేపల విక్రయ కేంద్రాన్ని సందర్శించి మత్స్య రైతుల సహకార సంఘంతో మంత్రి చర్చించనున్నారు. చేపల మార్కెటింగ్, సహకార సంఘాల కార్యకలాపాలకు అవసరమైన సదుపాయాలపై అభిప్రాయాలు సేకరించనున్నారు. మంగన్ జిల్లా పరిపాలనా కేంద్రంలో మత్స్యరంగ అభివృద్ధి, పీఎంఎంఎస్‌వై అమలు పురోగతిని సమీక్షించనున్నారు. ముఖ్యంగా మారుమూల, భౌగోళికంగా క్లిష్టమైన ప్రాంతాల్లో మత్స్యరంగ అవసరాలపై దృష్టి సారించనున్నారు.



ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో ఈశాన్య రాష్ట్రాల్లో కేంద్ర మంత్రుల క్రమబద్ధమైన పర్యటనల విధానంలో భాగంగా ఈ కార్యక్రమం జరగనుంది. అభివృద్ధి పథకాల సమర్థ అమలును ప్రోత్సహించడం, క్షేత్రస్థాయి స్పందనను తెలుసుకోవడం దీని ఉద్దేశం. సిక్కిం ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంగన్ జిల్లా యంత్రాంగం, కేంద్ర మత్స్యశాఖ, సంబంధిత శాఖలు, ఐసీఏఆర్ మత్స్య పరిశోధనా సంస్థల ప్రతినిధులు, మత్స్య రైతులు, సహకార సంఘాలు, మత్స్య రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పాల్గొననున్నాయి.

సమృద్ధిగా ఉన్న మంచినీటి వనరులు, వైవిధ్యమైన జల జీవావరణ వ్యవస్థలతో ఈశాన్య ప్రాంతంలో సుస్థిర మత్స్యరంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయి. సేంద్రీయ ధ్రువీకరణ, ఉత్పత్తి మూలం నుంచి విక్రయం వరకు వివరాల గుర్తింపు, ప్రాసెసింగ్, విలువ జోడింపును బలోపేతం చేయడం ద్వారా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మెరుగైన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

మత్స్య ఉత్పత్తి, ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్‌ను అనుసంధానించే క్లస్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పీఎంఎంఎస్‌వై కింద దేశవ్యాప్తంగా 34 మత్స్య ఉత్పత్తి, ప్రాసెసింగ్ క్లస్టర్లను ప్రకటించగా, సిక్కిం, మేఘాలయలోని సేంద్రీయ మత్స్య క్లస్టర్లు కూడా ఇందులో ఉన్నాయి. ఈ చర్యలు మత్స్య రైతులకు మెరుగైన ధరలు, అధిక ఆదాయం, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడనున్నాయి.

నవంబర్ 3 నుంచి హైదరాబాద్‌లో 36 గంటల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

నగరంలోని పలు ప్రాంతాల్లో నవంబర్ 3 నుంచి 36గంటలపాటు తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. గండిపేట కాండ్యూట్‌లో సబ్జా కాలనీ, టోలిచౌకి, మణికొండ ప్రాంతాల వద్ద ఏర్పడిన భారీ లీకేజీలను అరికట్టేందుకు హైదరాబాద్ జలమండలి మరమ్మతు పనులు చేపట్టనుంది.

ఈ మరమ్మతు పనులు నవంబర్ 3, మంగళవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమై నవంబర్ 4, బుధవారం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నాయి. మొత్తం 36 గంటల పాటు పనులు జరగనున్న నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిచిపోనుంది.

ప్రభావిత ప్రాంతాల వివరాలు:

జలమండలి వెల్లడించిన వివరాల ప్రకారం గోషామహల్, కార్వాన్ సర్కిళ్ల పరిధిలోని రెడ్‌హిల్స్, నాంపల్లి, మల్లేపల్లి, సీతారాంబాగ్, గోడేకీ ఖబర్, హిందీనగర్, అసెంబ్లీ, సెక్రటేరియట్, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్, ఆదర్శ్‌నగర్, నాంపల్లి సౌత్ సెంట్రల్ రైల్వే ప్రాంతం, గన్‌ఫౌండ్రీ ప్రాంతాలపై ప్రభావం పడనుంది. అదేవిధంగా గోల్కొండ జోన్ పరిధిలోని చింతల్ బస్తీ, విజయనగర్ కాలనీ, ఓల్డ్ మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్, అహ్మద్‌నగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోనుంది.కవాడిగూడ సర్కిల్ పరిధిలోని కవాడిగూడ, గాంధీనగర్ వార్డులతో పాటు దోమలగూడ తదితర ప్రాంతాల్లోనూ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలోని బంజారాహిల్స్ వార్డులో కూడా నీటి సరఫరాపై ప్రభావం పడనుంది.



నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు ప్రభావిత ప్రాంతాల ప్రజలు తాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ముందుగానే అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని జలమండలి అధికారులు వినియోగదారులకు సూచించారు.

టీచర్ల హేతుబద్ధీకరణ ఉత్తర్వులను సవరించాలి

పీఆర్సీ నివేదిక ప్రకటించి వెంటనే అమలు చేయాలి: టీపీటీఎఫ్ డిమాండ్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:



ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులను సవరించాలని, పీఆర్సీ నివేదికను బహిర్గతం చేసి వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులనే నిబంధనను సవరించి, విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని కోరారు. ఉపాధ్యాయులను తరగతి గదులకు దూరం చేస్తున్న ఆన్‌లైన్ కార్యక్రమాలు, అధిక శిక్షణా కార్యక్రమాలను రద్దు చేయాలని అన్నారు.సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పీఆర్సీ ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వ విద్యాశాఖలో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు పి. నాగిరెడ్డి, జి. తిరుపతిరెడ్డి, ముత్యాల రవీందర్, పి. నారాయణమ్మ, ఎం. లక్ష్మయ్య యాదవ్, ఎస్. విజయ్, బోగ రమేష్, దామెర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి మెరుగైన మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం కీలకం: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.



హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం, హైతాబాద్ ప్రాంతంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా సీటీఆర్ఎల్ఎస్, వెల్‌స్పన్ పరిశ్రమలను సందర్శించి, ఆయా సంస్థల కార్యకలాపాలు, పారిశ్రామిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. అనంతరం అక్కడ నిర్మాణంలో ఉన్న రేడియల్ రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొదటగా సీటీఆర్ఎల్ఎస్, వెల్‌స్పన్ పరిశ్రమలను సందర్శించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆయా సంస్థల ప్రతినిధులతో మాట్లాడి, కంపెనీల కార్యకలాపాలు, ఉత్పత్తి సామర్థ్యం, పారిశ్రామిక అవసరాలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను తెలుసుకున్నారు. పరిశ్రమల ప్రతినిధులు తమ సంస్థల కార్యకలాపాలు, భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, వాటి నిర్వహణ, రవాణా సౌకర్యాల ప్రాధాన్యతపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించారు.

అనంతరం హైతాబాద్ ప్రాంతంలో చేపడుతున్న రేడియల్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యంగా రేడియల్ రోడ్డు నంబర్-2లో చైనేజ్ 20.50 కిలోమీటర్ల వద్ద జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనుల స్థితిగతులు, సాంకేతిక అంశాలు, పనుల అమలుకు సంబంధించిన వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు మెరుగైన రహదారి అనుసంధానం, పటిష్టమైన మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమని ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన రవాణా సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా పారిశ్రామిక కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ పర్యటనలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆర్డీఓ పార్థసింహా రెడ్డి, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, తహసీల్దార్, కంపెనీల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శబరిమలకు అయ్యప్ప స్వాముల పాదయాత్ర

శరణుఘోషలతో బేగంపేట నుంచి ప్రారంభం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:



శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి దర్శనార్థం చేపట్టిన పాదయాత్ర ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని బేగంపేట నుంచి భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. అయ్యప్ప నామస్మరణలు, శరణుఘోషల మధ్య గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.

దివంగత వేణుగోపాల్ గురుస్వామిని స్మరించుకుంటూ చేపట్టిన ఈ పాదయాత్రలో బుచ్చిబాబు గురుస్వామి, సోములు యాదవ్ గురుస్వామి, దశరథ్ గురుస్వామి, అనిల్ కుమార్ జేవీఎస్ఆర్ గురుస్వామి, హంటర్ శివ, టేకుమల్ సాయి గురుస్వామి, ప్రశాంత్ కత్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని గురుస్వాములు ఆకాంక్షించారు. భక్తులందరికీ స్వామివారి దర్శన భాగ్యం కలగాలని ప్రార్థించారు.

అవయవదానం మహాదానం: ఉపరాష్ట్రపతి

జాతీయ అవయవ మార్పిడి క్రీడలు--2026 ప్రారంభం



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

అవయవదానం మహాదానమని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో ఆదివారం జాతీయ అవయవ మార్పిడి క్రీడలు--2026ను ఆయన ప్రారంభించారు.

అవయవదానం జీవితాలను మార్చగలదని ఉపరాష్ట్రపతి తెలిపారు. దీనిపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాలని, అపోహలు, తప్పుడు అభిప్రాయాలను తొలగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రపంచ అవయవ మార్పిడి క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను సత్కరించారు.

క్రీడోత్సవాల్లో భాగంగా 570 మంది అవయవ గ్రహీతలు, దాతలు ఒకేసారి తాడాసనం వేసి ప్రపంచ రికార్డు నెలకొల్పారు. అత్యధిక మంది పాల్గొన్న తాడాసన సమ్మేళనంగా ఈ కార్యక్రమం నిలిచింది.

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే మన సంకల్పం

రాజ్యాంగం కంటే ఎవరూ గొప్పవారు కాదు:

-ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ
-ఓట్ల చోరీపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలి --
రామ్‌లీలా మైదానంలో 'ఓట్ బచావో--దేశ్ బచావో' సభ





న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్ నవంబర్ 1:

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తమ సంకల్పమని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావో--దేశ్ బచావో' భారీ సభలో ఆయన ప్రసంగించారు. రాజ్యాంగం కంటే ఎవరూ గొప్పవారు కాదని, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ సభ ఏ ఒక్క రాజకీయ పార్టీకి, నాయకుడికి సంబంధించినది కాదని, దేశ యువత, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల గొంతుక అని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ, ఈవీఎంలు, ఓటర్ల జాబితాల్లో పేర్ల తొలగింపు, కొత్త పేర్ల చేర్పులపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం 13.5 కోట్ల మంది ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగించబడ్డాయని ఆయన ఆరోపించారు. ఇది ప్రతి ఏడుగురిలో ఒకరి ఓటు హక్కును ప్రభావితం చేసే పరిణామమని పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని పేర్కొంటూ, ప్రజాస్వామ్య సంస్థలు ఏ ఒక్క పార్టీకి చెందినవి కావని, దేశ ప్రజలకు చెందినవని అన్నారు. సీబీఐ, ఈడీ, న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ వంటి సంస్థలపై అధికార పక్షం ప్రభావం పెరుగుతోందని విమర్శించారు. దేశ సంపద కొద్దిమంది పారిశ్రామికవేత్తల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, రైతులకు గిట్టుబాటు ధరలు, యువతకు ఉద్యోగాలు, కార్మికులకు న్యాయమైన హక్కులు అందడం లేదని ఆరోపించారు. ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే భారతదేశం నిర్మాణం కావాలని ఆకాంక్షించారు.

అదే సమయంలో తమ పోరాటం ద్వేషం, హింసకు వ్యతిరేకమని, ప్రేమ, అహింస, సోదరభావాలే తమ మార్గమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మతం, కులం, ప్రాంతం, లింగభేదం లేకుండా ప్రతి పౌరుడి గొంతుకకు గౌరవం దక్కాలని అన్నారు. మహాత్మాగాంధీ ఆశయాలను గుర్తుచేస్తూ సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తి హక్కులను కాపాడటం ప్రజాస్వామ్య బాధ్యత అని చెప్పారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ తనకు వ్యక్తిగత శత్రువులు కారని, అయితే రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడులను మాత్రం అంగీకరించబోమని స్పష్టం చేశారు. దేశంలో ద్వేషానికి బదులుగా ప్రేమ, విభజనకు బదులుగా ఐక్యత, హింసకు బదులుగా అహింస నెలకొనాలని పిలుపునిచ్చారు.

దేశ ప్రజల ఓటు హక్కును, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిస్తూ రాహుల్ గాంధీ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సభలో ఇండియా కూటమికి చెందిన పలువురు జాతీయ నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షణలో మహిళలు కీలక పాత్ర పోషించాలి

దుర్గావాహిని అఖిల భారత కన్వీనర్ ప్రగ్యా దీదీ పిలుపు

పాతబస్తీలో ఘనంగా 'శక్తి వందన్--శక్తి సంచలన్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

హిందూ ధర్మ పరిరక్షణలో మహిళా శక్తి కీలక పాత్ర పోషించాలని విశ్వహిందూ పరిషత్ యువ మహిళా విభాగమైన దుర్గావాహిని అఖిల భారత కన్వీనర్ ప్రగ్యా దీదీ పిలుపునిచ్చారు. ఝాన్సీ లక్ష్మీబాయి వీరత్వాన్ని, జిజియాబాయి మాతృత్వ సంస్కారాలను ఆదర్శంగా తీసుకుని దేశం, సమాజం కోసం కర్తవ్యనిష్ఠతోపనిచేయాలని సూచించారు.విశ్వహిందూ పరిషత్ దివంగత అగ్రనేత అశోక్ సింఘాల్ శతజయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ పాతబస్తీలోని గౌలిపుర మిత్ర క్లబ్‌లో నిర్వహించిన హిందూ యువ మహిళల సమ్మేళనంలో ఆమె ప్రసంగించారు. 'శక్తి వందన్--శక్తి సంచలన్' కార్యక్రమాల్లో భాగంగా దాదాపు వెయ్యి మంది దుర్గావాహినికార్యకర్తలుయూనిఫామ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ర్యాలీ జై శ్రీరామ్ నినాదాల మధ్య సాగింది. స్థానికులు కార్యకర్తలపై పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. కాషాయ జెండాలతో ర్యాలీ మార్గం శోభించింది. లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆలయ పరిసరాలతోపాటు పలు ఆలయాల వద్ద కార్యకర్తలు ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం దుర్గావాహిని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి అధ్యక్షతన జరిగిన సభను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

ప్రగ్యా దీదీ మాట్లాడుతూ.. జిజియాబాయి అందించిన సంస్కారాలు ఛత్రపతి శివాజీ మహారాజ్ వ్యక్తిత్వ నిర్మాణానికి పునాదిగా నిలిచాయని అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి వీరోచిత పోరాటం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువతులు ధైర్యం, ఆత్మవిశ్వాసం, కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలని సూచించారు.హిందూ ధర్మం ప్రేమ, కరుణ, సేవ, త్యాగం, మానవత్వం, కుటుంబ విలువల సమాహారమని ఆమె అభివర్ణించారు. దుర్గాదేవి, లక్ష్మీదేవి, సరస్వతీదేవి మహిళా శక్తికి ప్రతీకలని పేర్కొన్నారు. తల్లులు పిల్లలకు అందించే సంస్కారాలు దేశ భవిష్యత్తుకు పునాదులని, ప్రేమాభిమానాలను పంచుతూనే అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని మహిళలు ప్రదర్శించాలని అన్నారు.

మహిళలపై వేధింపులు, హింస, ప్రేమ పేరుతో మోసాలు, బలవంతపు మతమార్పిడుల పట్ల యువతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, భద్రతకు భంగం కలిగించే చర్యలను చట్టబద్ధంగా, సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, దేవాలయాలు, ధార్మిక సంప్రదాయాల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. దుర్గావాహిని కార్యకర్తలు సేవ, సంస్కారం, సాహసం, సమాజ శ్రేయస్సుకు ప్రతిరూపాలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

సభలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తి, ఆధ్యాత్మిక ఇతివృత్తాలతో నాటికలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. దుర్గావాహిని కార్యకర్తలు కర్రసాము, ముష్టియుద్ధం, కత్తిసాము తదితర విన్యాసాలు ప్రదర్శించారు.

కార్యక్రమంలో క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మల సత్యం, రాష్ట్ర సహకార్యదర్శి చింతల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి, ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగడాకుల బాలస్వామి, సరస్వతి శిశు మందిరం ప్రాంత పాలకమండలి సభ్యురాలు అలివేలు మంగమ్మ, ప్రొఫెసర్ డాక్టర్ స్వప్న రెడ్డి, బాలాజీ స్కాన్ ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ లలిత, కళ్లెం రాజేందర్ రెడ్డి, విశాల్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3 నుంచి తిరువనంతపురంలో పీఏసీ చైర్‌పర్సన్ల సదస్సు

ప్రారంభించనున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

ప్రారంభించనున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
ఆడిట్, జవాబుదారీతనం, సుపరిపాలనపై రెండు రోజుల చర్చలు



-న్యూఢిల్లీ,ట్రైనెట్‌న్యూస్,నవంబర్01:

పార్లమెంట్‌తోపాటు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టసభల ప్రజా పద్దుల కమిటీల (పీఏసీ) చైర్‌పర్సన్ల సదస్సు నవంబర్ 3, 4 తేదీల్లో కేరళలోని తిరువనంతపురంలో జరగనుంది. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లామంగళవారంఈసదస్సునుప్రారంభించనున్నారు.ప్రారంభ సమావేశంలో కేరళ ముఖ్యమంత్రి వి.డి. సతీశన్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, కేరళ శాసనసభ స్పీకర్ తిరువంచూర్ రాధాకృష్ణన్, కేరళ శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్‌పర్సన్ కె.ఎన్. బాలగోపాల్ ప్రసంగించనున్నారు. పార్లమెంట్ ప్రజా పద్దుల కమిటీ చైర్‌పర్సన్ కె.సి. వేణుగోపాల్ స్వాగతోపన్యాసం చేయనుండగా, కేరళ శాసనసభ డిప్యూటీ స్పీకర్ షానిమోల్ ఉస్మాన్ వందన సమర్పణ చేయనున్నారు. వివిధ చట్టసభల పీఏసీ చైర్‌పర్సన్లు, సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

'ఆడిట్, జవాబుదారీతనం, సుపరిపాలన--పీఏసీ పరిణామాత్మక పాత్ర' ప్రధాన ఇతివృత్తంగా రెండు రోజులపాటు చర్చలు జరగనున్నాయి. ప్రజాధన వ్యయంపై చట్టసభల పర్యవేక్షణను బలోపేతం చేయడం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడంపై ప్రతినిధులు అనుభవాలు, ఉత్తమ విధానాలను పంచుకోనున్నారు. చట్టసభల ఆమోదానికి అనుగుణంగా ప్రజాధనం వినియోగమవుతుందో లేదో పరిశీలించడంలో ప్రజా పద్దుల కమిటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో ఎదురవుతున్న కొత్త సవాళ్లు, ఆడిట్ విధానాల్లో మార్పులు, చట్టసభల పరిశీలన సామర్థ్యాన్ని మరింత పెంచే మార్గాలపై సదస్సులో చర్చించనున్నారు.

నవంబర్ 4న బుధవారం జరిగే ముగింపు సమావేశంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ముగింపు ప్రసంగం చేయనున్నారు. కేరళ శాసనసభ స్పీకర్, పార్లమెంట్ పీఏసీ చైర్‌పర్సన్ కూడా ప్రసంగించనున్నారు. కేరళ శాసనసభ డిప్యూటీ స్పీకర్ స్వాగతోపన్యాసం చేయనుండగా, రాష్ట్ర పీఏసీ చైర్‌పర్సన్ వందన సమర్పణ చేయనున్నారు.

రాప్తాడు బాలికను పరామర్శించిన మంత్రి నారా లోకేశ్

బెంగళూరు, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ పాఠశాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన బాలికను ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. బెంగళూరులోని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఉన్న మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈరోజు (ఆదివారం) మధ్యాహ్నం ఆస్పత్రికి చేరుకున్న మంత్రి.. బాధిత బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా బాలికకు అవసరమైన శస్త్రచికిత్సలను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేశామని, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు మంత్రికి వివరించారు. అయితే రానున్న 48 గంటలు అత్యంత కీలకమని, ఈ సమయంలో విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. బాలికకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు. ఆ చిన్నారిని తమ బిడ్డలా భావించి ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న 48 గంటల పాటు ఆమె ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని భరోసా ఇచ్చారు. మరోవైపు, విద్యార్థిని ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో కృషి చేస్తున్న మణిపాల్ వైద్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు వెళ్లి చికిత్స పొందుతున్న బాలికను మంత్రి లోకేశ్ పరామర్శించారు.



అక్కడ అందుతున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. ఆ తర్వాత బాలిక తల్లిదండ్రులను కలిసి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఘటన జరిగిన తీరును అక్కడే ఉన్న పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. బాలికపై అమానుష దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. కాగా, లోకేశ్ వెంట ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా ఉన్నారు.

వాయుసేన 29వ అధిపతిగా అశుతోష్ దీక్షిత్

'వాయు' పేరుతో నాలుగు అంశాల మార్గదర్శక దృక్పథం వెల్లడి

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

భారతవైమానికదళం29వఅధిపతిగా ఎయిర్ చీఫ్ మార్షల్అశుతోష్‌దీక్షిత్‌ఆదివారంబాధ్యతలుస్వీకరించారు. జాతీయ యుద్ధ స్మారకం వద్ద దేశ సేవలో ప్రాణత్యాగం చేసినఅమరవీరులకు నివాళులర్పించి తన పదవీకాలాన్ని ప్రారంభించారు. అనంతరం న్యూఢిల్లీ వైమానిక స్థావరంలోసైనికగౌరవవందనంస్వీకరించారు.ప్రయోగాత్మక పరీక్షా పైలట్, అర్హత పొందిన ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ అయిన దీక్షిత్‌కు 3,500 గంటలకు పైగా విమానయాన అనుభవం ఉంది. చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ చైర్మన్‌కు చీఫ్ ఆఫ్‌ఇంటిగ్రేటెడ్‌డిఫెన్స్ స్టాఫ్‌గా, సెంట్రల్‌ఎయిర్‌కమాండ్ అధిపతిగా, వైమానిక దళ ఉపాధిపతిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. విశిష్ట సేవలకు గుర్తింపుగా పరమ విశిష్ట సేవా పతకం, అతి విశిష్ట సేవా పతకం, వాయుసేన పతకం, విశిష్ట సేవా పతకం అందుకున్నారు.

తొలి ప్రసంగంలో వైమానిక దళ భవిష్యత్తు లక్ష్యాలు, ప్రాధాన్యాలను వివరించిన ఆయన 'వాయు' (VAYU) పేరుతో నాలుగు మూలస్తంభాలను ప్రకటించారు.

అప్రమత్తత--విజయం--సంసిద్ధత (V): అన్ని విభాగాల్లో అత్యున్నత కార్యాచరణ సంసిద్ధతను కొనసాగించడంతోపాటు పోరాట బలాన్ని మంజూరైన స్థాయికి పునరుద్ధరించడంపై దృష్టి సారించనున్నారు.

ఆత్మనిర్భరత (A): విమానాలు, సెన్సర్లు, ఆయుధాలు, సాంకేతికతల్లో స్వదేశీ సామర్థ్యాల అభివృద్ధిని వేగవంతం చేయనున్నారు. స్వావలంబనతో నిరంతర పోరాట సామర్థ్యాన్ని కొనసాగించడమే లక్ష్యంగా పేర్కొన్నారు.



యుక్తి (Y): వ్యూహ సిద్ధాంతాలు, సాంకేతికత, కార్యాచరణ విధానాల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కృత్రిమ మేధ ఆధారిత కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు, డ్రోన్ల నిరోధక సామర్థ్యాలు, ప్రతికూల పరిస్థితులను తట్టుకునే శక్తి, కొత్త కార్యాచరణ రంగాలపై దృష్టి పెట్టనున్నారు.

సమష్టి కృషి (U): భూతల సైన్యం, నౌకాదళం, జాతీయ సంస్థలతో సమన్వయాన్ని బలోపేతం చేయనున్నారు. సంయుక్తత, ఆత్మనిర్భరత, ఆవిష్కరణలతో కూడిన జాతీయ 'జై' (JAI) దృక్పథానికి అనుగుణంగా ముందుకు సాగనున్నారు.

కార్యాచరణకు సన్నద్ధంగా, ఆధునిక సాంకేతికతతో, స్వావలంబనతో సమగ్రంగా పనిచేసే వైమానిక దళ నిర్మాణానికి 'వాయు' దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. విశ్వసనీయ వాయుశక్తితో ఘర్షణలను నిరోధిస్తూ దేశ ప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

తూర్పు వైమానిక కమాండ్ అధిపతిగా మెహతాబ్ సింగ్ దేశ్వాల్

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

భారత వైమానిక దళం తూర్పు వైమానిక కమాండ్ ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ మెహతాబ్ సింగ్ దేశ్వాల్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.దేశ్వాల్ 1989 జూన్ 14న భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా చేరారు. వివిధ యుద్ధ విమానాలను నడపడంలో 3,200 గంటలకు పైగా అనుభవం ఆయనకు ఉంది. వైమానిక దాడులు, గగనతల రక్షణ విధుల్లో నిపుణుడైన ఆయన అర్హత పొందిన పైలట్ అటాక్ ఇన్‌స్ట్రక్టర్ కూడా. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నేషనల్ డిఫెన్స్ కాలేజీల పూర్వ విద్యార్థి.తన సర్వీసులో పలు కీలక క్షేత్రస్థాయి, సిబ్బంది వ్యవహారాల బాధ్యతలు నిర్వహించారు. రెండు వైమానిక స్థావరాలకు ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్‌గా, ఒక ఫైటర్ స్క్వాడ్రన్‌కు కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. పాకిస్థాన్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఎయిర్ అటాషేగా సేవలందించారు. వైమానిక దళ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ (వెపన్ సిస్టమ్స్)గా కూడా పనిచేశారు. తాజా నియామకానికి ముందు నైరుతి వైమానిక కమాండ్ ప్రధాన కార్యాలయంలో సీనియర్ ఎయిర్ స్టాఫ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించారు. విశిష్ట సేవలకు గుర్తింపుగా దేశ్వాల్‌కు అతి విశిష్ట సేవా పతకం, వాయుసేన పతకం లభించాయి.



ఐపిఎస్ అధికారిని కలిసిన ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్



యాదాద్రి భువనగిరి, నవంబరు01/ట్రైనెట్ న్యూస్:

సీనియర్ ఐఏఎస్ అధికారి, పార్లమెంటరీ సెక్రటరీ పి. నరహరి ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాల సమగ్ర అభివృద్ధి, గ్రామపంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి? ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధికి ఎలా కృషి చేయాలి? అనే విషయాలపై వారి విలువైన సూచనలు, సలహాలు తెలుసుకోవడం జరిగింది. గ్రామాభివృద్ధికి అనుభవజ్ఞులైన అధికారుల మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగకరం. గ్రామాభివృద్ధే లక్ష్యం ప్రజాసేవే మార్గం!అంటున్న ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు (ఎం)గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్.

రికార్డు ఉత్పత్తి, సరఫరాతో కోల్ ఇండియా ముందడుగు

అక్టోబర్‌లో 70.3 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

51 ఏళ్ళు పూర్తి చేసుకుని 52వ వసంతంలోకి అడుగుపెట్టిన సంస్థ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

దేశంలో ప్రముఖ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) 51వ వ్యవస్థాపక దినోత్సవాన్ని రికార్డు విజయాలతో జరుపుకుంది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ సంస్థ అక్టోబర్ 2026లో బొగ్గు ఉత్పత్తి, మొత్తం సరఫరా, విద్యుత్ రంగానికి సరఫరాలో విశేష ప్రతిభ కనబరిచింది.

అక్టోబర్‌లో కోల్ ఇండియా మొత్తం 70.3 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేసి, ఏ నెలలోనైనా నమోదైన అత్యధిక సరఫరా రికార్డును సాధించింది. మార్చి 2026లో నమోదైన 69.4 మిలియన్ టన్నుల గత రికార్డును అధిగమించింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే సరఫరాలో 19 శాతం వృద్ధి నమోదైంది.

విద్యుత్ రంగానికి బొగ్గు సరఫరా కూడా సరికొత్త గరిష్ఠానికి చేరింది. అక్టోబర్‌లో 57.1 మిలియన్ టన్నులు సరఫరా చేసి, మే 2024లో నమోదైన 56.5 మిలియన్ టన్నుల రికార్డును అధిగమించింది. ఈ విభాగంలోనూ వార్షిక ప్రాతిపదికన 19 శాతం వృద్ధి సాధించింది.



బొగ్గు ఉత్పత్తిలో అక్టోబర్ నెలకు సంబంధించి సంస్థ కొత్త రికార్డు నెలకొల్పింది. అక్టోబర్ 2026లో 67.2 మిలియన్ టన్నుల ఉత్పత్తితో, అక్టోబర్ 2024లో సాధించిన 62.47 మిలియన్ టన్నుల గత రికార్డును దాటింది. గతేడాది అక్టోబర్‌తో పోలిస్తే ఉత్పత్తి 19 శాతం పెరిగింది.

రైలు మార్గంలో బొగ్గు తరలింపులోనూ సంస్థ మరో మైలురాయిని చేరుకుంది. విద్యుత్ రంగానికి రోజుకు సగటున 310 రేక్‌ల బొగ్గు లోడింగ్‌తో అత్యధిక నెలవారీ సగటును నమోదు చేసింది. మార్చి 2025లో నమోదైన రోజుకు 302.8 రేక్‌ల రికార్డును అధిగమించింది.1975 నవంబర్ 1న స్థాపించిన కోల్ ఇండియా తొలి ఏడాది 79 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 2025--26 ఆర్థిక సంవత్సరానికి ఉత్పత్తి 768 మిలియన్ టన్నులకు చేరింది. ఐదు దశాబ్దాల్లో దాదాపు పదిరెట్ల వృద్ధి సాధించిన సంస్థ, 2026--27 ఆర్థిక సంవత్సరానికి 815 మిలియన్ టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకుంది.దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచడం, బొగ్గు రవాణాను బలోపేతం చేయడం, నిరంతర సరఫరాను నిర్ధారించడంపై దృష్టి సారిస్తున్నట్లు సంస్థ తెలిపింది. 52వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా దేశ ఇంధన భద్రతకు, జాతీయ అభివృద్ధికి మరింత తోడ్పడేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది.

ఏడు విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రయాణికులకు డిజి యాత్ర ట్రయల్స్

ఈ--పాస్‌పోర్టు కలిగిన భారతీయులకు అవకాశం.. 2027లో విస్తరణకు సన్నాహాలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

అంతర్జాతీయ విమాన ప్రయాణికుల కోసం దేశంలోని ఏడు విమానాశ్రయాల్లో డిజి యాత్ర ప్రయోగాత్మక సేవలు ప్రారంభమయ్యాయి. నవంబర్ నుంచి డిసెంబర్ 2026 వరకు నిర్వహించే ఈ ట్రయల్స్‌లో ఈ--పాస్‌పోర్టు కలిగిన అర్హులైన భారతీయ పౌరులు పాల్గొనవచ్చు. ఎయిరిండియా, ఇండిగో సంస్థలు నడిపే ఎంపిక చేసిన అంతర్జాతీయ విమానాల్లో ప్రయాణించేవారికి ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్, ముంబై, చెన్నై, అమృత్‌సర్ విమానాశ్రయాల్లో ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నచోట టెర్మినల్ ప్రవేశ ద్వారాలు, సెక్యూరిటీ హోల్డ్ ఏరియాలు, బోర్డింగ్ గేట్ల వద్ద ప్రయాణికులు డిజి యాత్రను వినియోగించుకోవచ్చు. ప్రయోగాత్మక దశలో ప్రయాణికుల నుంచి సేకరించే అభిప్రాయాల ఆధారంగా 2027లో సేవలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

ఈ సదుపాయాన్ని పొందేందుకు అర్హులైన ప్రయాణికులు డిజి యాత్ర మొబైల్ యాప్‌లో ఈ--పాస్‌పోర్టు ఆధారిత ధ్రువీకరణ పత్రాన్ని (వెరిఫయబుల్ క్రెడెన్షియల్--వీసీ) సృష్టించుకోవాలి. ఇందుకోసం పాస్‌పోర్టులోని మెషీన్ రీడబుల్ జోన్‌ను స్కాన్ చేసి, ఎన్ఎఫ్‌సీ సదుపాయం ఉన్న అనుకూల స్మార్ట్‌ఫోన్‌తో పాస్‌పోర్టులోని చిప్‌ను చదివించాలి. అనంతరం సెల్ఫీ తీసుకుని వివరాలను ధ్రువీకరించాలి. ఈ డిజిటల్ ధ్రువీకరణ పత్రం ప్రయాణికుడి ఫోన్‌లోని డిజి యాత్ర వాలెట్‌లో భద్రపరచబడుతుంది.

డిజి యాత్ర సేవలు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రయాణ ప్రక్రియలకు అనుబంధంగా పనిచేస్తాయి. ప్రయాణికులు తమ ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలి. విమానయాన సంస్థల పత్రాల తనిఖీలు, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలు, ఇతర తప్పనిసరి ప్రయాణ నిబంధనలను యథావిధిగా పూర్తి చేయాలి.

దేశవ్యాప్తంగా డిజి యాత్రకు ఇప్పటికే 2.65 కోట్ల మందికిపైగా వినియోగదారులు ఉన్నారు. దేశీయ విమాన సేవలకు సంబంధించి 39 విమానాశ్రయాల్లో 11 కోట్లకుపైగా ప్రయాణాలకు ఈ వేదిక తోడ్పడింది.




2027 నాటికి మరో 25 దేశీయ విమానాశ్రయాలకు సేవలను విస్తరించాలని ప్రణాళిక రూపొందించారు.

డిజిటల్ ఇండియా, సులభతర విమాన ప్రయాణ లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతికత ద్వారా విమానాశ్రయ కార్యకలాపాలను మెరుగుపరచేందుకు కట్టుబడి ఉన్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పేర్కొంది.ఏడు విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రయాణికులకు డిజి యాత్ర ట్రయల్స్

ఈ--పాస్‌పోర్టు కలిగిన భారతీయులకు అవకాశం.. 2027లో విస్తరణకు సన్నాహాలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01: అంతర్జాతీయ విమాన ప్రయాణికుల కోసం దేశంలోని ఏడు విమానాశ్రయాల్లో డిజి యాత్ర ప్రయోగాత్మక సేవలు ప్రారంభమయ్యాయి. నవంబర్ నుంచి డిసెంబర్ 2026 వరకు నిర్వహించే ఈ ట్రయల్స్‌లో ఈ--పాస్‌పోర్టు కలిగిన అర్హులైన భారతీయ పౌరులు పాల్గొనవచ్చు. ఎయిరిండియా, ఇండిగో సంస్థలు నడిపే ఎంపిక చేసిన అంతర్జాతీయ విమానాల్లో ప్రయాణించేవారికి ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.

ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్, ముంబై, చెన్నై, అమృత్‌సర్ విమానాశ్రయాల్లో ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నచోట టెర్మినల్ ప్రవేశ ద్వారాలు, సెక్యూరిటీ హోల్డ్ ఏరియాలు, బోర్డింగ్ గేట్ల వద్ద ప్రయాణికులు డిజి యాత్రను వినియోగించుకోవచ్చు. ప్రయోగాత్మక దశలో ప్రయాణికుల నుంచి సేకరించే అభిప్రాయాల ఆధారంగా 2027లో సేవలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.



ఈ సదుపాయాన్ని పొందేందుకు అర్హులైన ప్రయాణికులు డిజి యాత్ర మొబైల్ యాప్‌లో ఈ--పాస్‌పోర్టు ఆధారిత ధ్రువీకరణ పత్రాన్ని (వెరిఫయబుల్ క్రెడెన్షియల్--వీసీ) సృష్టించుకోవాలి. ఇందుకోసం పాస్‌పోర్టులోని మెషీన్ రీడబుల్ జోన్‌ను స్కాన్ చేసి, ఎన్ఎఫ్‌సీ సదుపాయం ఉన్న అనుకూల స్మార్ట్‌ఫోన్‌తో పాస్‌పోర్టులోని చిప్‌ను చదివించాలి. అనంతరం సెల్ఫీ తీసుకుని వివరాలను ధ్రువీకరించాలి. ఈ డిజిటల్ ధ్రువీకరణ పత్రం ప్రయాణికుడి ఫోన్‌లోని డిజి యాత్ర వాలెట్‌లో భద్రపరచబడుతుంది.

డిజి యాత్ర సేవలు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రయాణ ప్రక్రియలకు అనుబంధంగా పనిచేస్తాయి. ప్రయాణికులు తమ ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలి. విమానయాన సంస్థల పత్రాల తనిఖీలు, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలు, ఇతర తప్పనిసరి ప్రయాణ నిబంధనలను యథావిధిగా పూర్తి చేయాలి.

దేశవ్యాప్తంగా డిజి యాత్రకు ఇప్పటికే 2.65 కోట్ల మందికిపైగా వినియోగదారులు ఉన్నారు. దేశీయ విమాన సేవలకు సంబంధించి 39 విమానాశ్రయాల్లో 11 కోట్లకుపైగా ప్రయాణాలకు ఈ వేదిక తోడ్పడింది. 2027 నాటికి మరో 25 దేశీయ విమానాశ్రయాలకు సేవలను విస్తరించాలని ప్రణాళిక రూపొందించారు.

డిజిటల్ ఇండియా, సులభతర విమాన ప్రయాణ లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతికత ద్వారా విమానాశ్రయ కార్యకలాపాలను మెరుగుపరచేందుకు కట్టుబడి ఉన్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఘనంగా జాతీయ జంతుప్రదర్శనశాల 67వ వ్యవస్థాపక దినోత్సవం

ఆకట్టుకున్న సృజనాత్మక చిత్రలేఖనం.. పక్షుల పరిశీలనలో 46 జాతుల నమోదు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

వన్యప్రాణి సంరక్షణ, జీవవైవిధ్యంపై అవగాహన, పర్యావరణ విద్య లక్ష్యంగా న్యూఢిల్లీలోని జాతీయ జంతుప్రదర్శనశాల (ఎన్‌జెడ్‌పీ) ఆదివారం 67వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన సృజనాత్మక చిత్రలేఖన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 1,500 మంది సందర్శకులు కార్యక్రమాన్ని ఆస్వాదిస్తూ భాగస్వాములయ్యారు. ముఖ్యంగా చిన్నారులు, కుటుంబాలు ప్రకృతి, వన్యప్రాణుల పరిరక్షణపై తమ ఆలోచనలను చిత్రాల రూపంలో వ్యక్తీకరించారు.

ఎన్‌జెడ్‌పీ డైరెక్టర్ డాక్టర్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ.. వన్యప్రాణి సంరక్షణ, జంతు సంక్షేమం, జీవవైవిధ్య పరిరక్షణలో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించేందుకు వ్యవస్థాపక దినోత్సవం ముఖ్యమైన సందర్భమని పేర్కొన్నారు. ఆధునిక జంతుప్రదర్శనశాలలు సంరక్షణ, విద్య, పరిశోధన, స్ఫూర్తికి కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. అవగాహనతో కూడిన బాధ్యతాయుత నిర్ణయాల ద్వారా ప్రతి సందర్శకుడు, ముఖ్యంగా ప్రతి చిన్నారి ప్రకృతి పరిరక్షణకు రాయబారిగా మారవచ్చన్నారు. భావితరాల కోసం వన్యప్రాణులను, ప్రకృతిని కాపాడటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జీవవైవిధ్య పరిశీలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు నిర్వహిస్తున్న 'సండే బర్డ్ వాక్ ఏ ఎన్‌జెడ్‌పీ' 19వ కార్యక్రమం కూడా ఆదివారం జరిగింది. ఉదయం 7.30 నుంచి 10.30 గంటల వరకు పక్షి శాస్త్రవేత్త డాక్టర్ పరితోష్ అహ్మద్ మార్గదర్శకత్వంలో, వాలంటీర్ల సహకారంతో పక్షుల పరిశీలన నిర్వహించారు.



పక్షి ప్రేమికులు, ప్రకృతి అభిమానులు, విద్యార్థులు, వన్యప్రాణి ఫొటోగ్రాఫర్లు తదితరులు కలిపి 18 మందిపాల్గొన్నారు. నిర్దేశిత ప్రాంతంలో 46 పక్షి జాతులను నమోదు చేసి, 500కు పైగా పక్షులను పరిశీలించారు. పక్షుల జీవన విధానం, ప్రవర్తన, సంరక్షణ గురించి నిపుణులు వివరించారు. సహజంగా కీటకాలను నియంత్రించడంలో, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో పక్షుల పాత్రను తెలియజేశారు. పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యాన్ని సూచించేసూచికలుగానూపక్షులుఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రకృతి నడకలు జీవజాతులను గుర్తించే నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు పర్యావరణ సంబంధాలు, ఆహార జాలాలపై అవగాహన కల్పిస్తాయని డైరెక్టర్ తెలిపారు. సమర్థవంతమైన పరిశీలన, అభ్యసనం కోసం ప్రతి ఆదివారం బర్డ్ వాక్‌లో పాల్గొనేవారి సంఖ్యను 20 నుంచి 25 మందికి పరిమితం చేస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమానికి ముందస్తు నమోదు తప్పనిసరి. ముందుగా నమోదు చేసుకున్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. ప్రతి వారం సోమవారం నుంచి శుక్రవారం వరకు నమోదు చేసుకోవచ్చు. నమోదు లింకు జాతీయజంతుప్రదర్శనశాలఅధికారిక వెబ్‌సైట్‌తోపాటు 'ఎన్‌జెడ్‌పీ సాథీ' మొబైల్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..

06

సోమవారం , నవంబర్ ,02, 2026
www.trinetnews.com

ఘనంగా ముగిసిన 'గాంధర్వం--4' అంతర్జాతీయ సదస్సు

పరిశోధన పత్రాలు సమర్పించిన దాదాపు 50 మంది గురువులు, కళాకారులు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

భారతీయ శాస్త్రీయ సంగీత, నృత్య రీతులపై నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 'గాంధర్వం--4' అంతర్జాతీయ సదస్సు ఆదివారం ఘనంగా ముగిసింది. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో దాదాపు 50 మంది గురువులు, కళాకారులు పరిశోధనాత్మక పత్రాలను సమర్పించారు. ముగింపు సమావేశానికి రాష్ట్ర ఖజానా, లెక్కలశాఖ ఉప సంచాలకులు జి. వసుంధర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ.. నవ్య నాటక సమితి కార్యక్రమాలు నిత్యనూతనంగా ఉంటాయన్నారు. యువ సంగీత, నృత్య కళాకారులు, గురువులు, పరిశోధకులను ప్రోత్సహించేందుకు ఏటా 'గాంధర్వం' అంతర్జాతీయ సదస్సును నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనడాన్ని యువ కళాకారులు అపూర్వ అవకాశంగా భావించాలని సూచించారు. భవిష్యత్తులో జంట నగరాల్లో ఇటువంటి సదస్సులు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.ప్రముఖ నృత్య గురువులు డాక్టర్ కళాకృష్ణ, డాక్టర్ యశోద ఠాకూర్ మాట్లాడుతూ.. 'గాంధర్వం' సదస్సు యువ పరిశోధకులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రముఖ కవి డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, కథక్ నృత్య గురువు సంజయ్ కుమార్ జోషి, డాక్టర్ నండూరి విద్యారణ్య స్వామి, డాక్టర్ ఏలేశ్వరపు చలపతి శాస్త్రి కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

సదస్సు విశేషాలను డాక్టర్ పి. ఇందిరా హేమ, మధుమతి కులకర్ణి వివరించగా, నిష్టల సుధామాల సభను సమన్వయం చేశారు. ఉత్తమ పరిశోధనాత్మక పత్ర రచయితలకు జి. వసుంధర ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నవ్య నాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, యు.హెచ్. సత్యవాణి, బాలాజీశర్మ, సి. కృష్ణకన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ గుబాళింపుతో ముగిసిన సాహితీ సప్తకం

ఎం. వెంకట నాగేశ్వరరావు 'భారతమ్మ శతకం' ఆవిష్కరణ

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

జయంతీ ప్రచురణ సంస్థ ఆధ్వర్యంలో, శ్రీ త్యాగరాయ గానసభ సౌజన్యంతో నిర్వహించిన 'సాహితీ సప్తకం' సాహిత్య సౌరభాలతో ముగిసింది. గానసభ సంగీత నాట్య వేదికపై జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రముఖ పద్యకవి ఎం. వెంకట నాగేశ్వరరావు రచించిన 'భారతమ్మ శతకం' సంపుటిని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీశంకర్ ఆవిష్కరించారు.ముఖ్య అతిథిగా హాజరైన గౌరీశంకర్ మాట్లాడుతూ, దేశాన్ని తల్లిగా భావించి ఎందరో కవులు గీతాలు రచించారని గుర్తుచేశారు. అదే ఒరవడిలో నాగేశ్వరరావు 'భారతమ్మ శతకం'ను పద్యరూపంలో అందించడం అభినందనీయమన్నారు.సభకు అధ్యక్షత వహించిన బాలసాహిత్య రచయిత చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ, ఏడు రోజులపాటు పలువురు సాహితీవేత్తల రచనలను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తికి ధన్యవాదాలు తెలిపారు.



కళా జనార్దనమూర్తి మాట్లాడుతూ, తమ రచనల ఆవిష్కరణ కోసం సాహితీవేత్తలు నేరుగా సంప్రదిస్తే గానసభలో అందుబాటులో ఉన్న వేదికను ఉచితంగా అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో విద్యావేత్త శ్రీనివాస్, రచయిత డాక్టర్ ఎన్. కోటేశ్వరరావు, సాహితీ విమర్శకుడు కె. చిదంబరం, ప్రచురణకర్తలుఎస్.వి. కృష్ణ, స్వయంప్రభ, సంహితానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశిష్ట సేవా పురస్కారాల ప్రదానోత్సవం

గోదావరి పుష్కరాల గోడపత్రిక ఆవిష్కరణ



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్ర విలసిత బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమం ఆధ్వర్యంలో విశిష్ట సేవా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ కళాదీక్షితుల కళావేదిక ఈ కార్యక్రమానికి వేదికైంది.

సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ--సంధ్య దంపతులు డాక్టర్ అనంతలక్ష్మి, డాక్టర్ శంకర్ నారాయణ, అశోక్ కుమార్, నడింపల్లి యమునా పాఠక్, ఇవటూరి హరిణి, క్రొవ్విడి గణేష్, కాశీనాథుని నివాస్, తాడికొండ విజయ్ కుమార్‌లకు విశిష్ట సేవా పురస్కారాలను అందజేశారు. డాక్టర్ తులసి వెంకట రమణాచార్యులు, మూర్తి శ్రీదేవి సభా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక వక్త డాక్టర్ అనంతలక్ష్మితోపాటు పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర క్షేత్రంలో చేపట్టనున్న ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను అభినందించారు. కోటి పార్థివలింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ--సంధ్య దంపతుల ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు పన్నెండు రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రోజుకు వెయ్యి మందికి అన్నదానం చేయాలని సంకల్పించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

అనంతరం గోదావరి పుష్కరాల గోడపత్రికను ఆవిష్కరించారు. పుష్కర అన్నదాన కమిటీ సభ్యులుగా 32 మందిని ఎంపిక చేసి, వారికి కూడా విశిష్ట సేవా పురస్కారాలను అందజేశారు

భారతీయ సంప్రదాయ కళలను భావితరాలకు అందించాలి

'కళార్చన'లో అలరించిన శాస్త్రీయ నృత్య, సంగీత ప్రదర్శనలు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:.

భారతీయ సంప్రదాయ కళలను భావితరాలకు అందించాలని నిజామాబాద్‌లోని శ్రీజ్ఞాన సరస్వతి మ్యూజిక్ అండ్ డాన్స్ స్కూల్ విశ్రాంత ప్రిన్సిపాల్ పి. రవీంద్ర రాజు అన్నారు. గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డాన్స్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం సంయుక్త ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహిస్తున్న 'కళార్చన' కార్యక్రమం ఎన్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ రోడ్డులోని ఆలయ ప్రాంగణంలో జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి. రవీంద్ర రాజు, సంస్కార భారతి రాష్ట్ర కార్యదర్శి, సెన్సార్ బోర్డు సభ్యురాలు భవాని కల్లేపు, సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపక డైరెక్టర్ పద్మ కల్యాణ్, రాగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ వ్యవస్థాపక డైరెక్టర్ పద్మజ శర్మ పెనుమూడి





హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ప్రతినెలా 'కళార్చన' పేరిట సంగీత, నృత్యప్రదర్శనలునిర్వహించడంఅభినందనీయమన్నారు. సంప్రదాయ కళలకు ఆదరణ కల్పిస్తూ కళాకారులను ప్రోత్సహించడం సంతోషదాయకమని పేర్కొన్నారు.గురువు డాక్టర్ పసుమర్తి శేషబాబు శిష్యులు సాయి దీపిక పసుమర్తి, అరవింద్ సాయి, పద్మ కల్యాణ్ శిష్యురాలు లక్ష్మీ దుర్గ అందించిన శాస్త్రీయ నృత్య, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వి. పూర్ణచందర్ రావు, గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డాన్స్ అధ్యక్షురాలు డాక్టర్ జ్యోతి శేఖర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

వర్తమాన సమాజంతో సాహిత్యం నిరంతరం సంభాషించాలి

తెలంగాణ రచయితల సంఘం 12వ వార్షిక సభల్లో వక్తల పిలుపు

మూడు సెషన్లలో సాహిత్య చర్చలు, 50 మంది కవులతో కవితా పఠనం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

వర్తమాన సమాజంలోని పరిణామాలు, ప్రజల సమస్యలు, ప్రజాస్వామిక విలువలను సాహిత్యం ప్రతిబింబించాలని పలువురు సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రచయితల సంఘం 12వ వార్షిక సభలు ఆదివారం నవంబర్ 1 సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. ధనపురం దేవేందర్ సభలకు ఆహ్వానం పలికారు.తొలి ప్రారంభ సమావేశానికి తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా. నాళేశ్వరం శంకరం అధ్యక్షత వహించారు. వర్తమాన సాహిత్యం సమాజంతో సంభాషించాలని, ప్రజాస్వామిక భావజాలంతో ప్రజల జీవితాలను ప్రతిబింబించాలని అన్నారు. సంఘం 12 ఏళ్లుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, సాహిత్య రంగంలో చేస్తున్న కృషిని వివరించారు. కార్యదర్శి డా. వి. శంకర్ కార్యదర్శి నివేదిక సమర్పించారు.

ప్రముఖ పాత్రికేయులు కె. శ్రీనివాస్ కీలకోపన్యాసం చేస్తూ ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, రాజకీయ లక్ష్యాలు, సామాజిక విలువలు, భావితరాలతో రచయితలకు ఉండాల్సిన సంబంధాల గురించి వివరించారు. సమాజంలో సరైన విమర్శ, సమీక్షా దృక్పథం అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ, సామాజిక స్పృహతో, ప్రజల జీవితాలను కేంద్రంగా చేసుకొని తెలంగాణ రచయితల సంఘం పనిచేస్తోందని అన్నారు. నేటి నిజం సంపాదకులు బైస దేవదాసు మాట్లాడుతూ అధికార, ప్రతిపక్షాలకు దూరంగా ప్రజల పక్షాన నిలిచే చైతన్యవంతమైన రచయితల సంఘంగా దీనికి ప్రత్యేకత ఉందన్నారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజల గురించి ఆలోచించే వారే సరైన మార్గంలో నడిచే కవులని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం, రాష్ట్ర సాధన ఉద్యమం గొప్ప పాఠాలు నేర్పాయని, మతతత్వ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం భావజాల మార్పు కోసం సంఘటిత సాహిత్య ఉద్యమం అవసరమై తెలంగాణ రచయితల సంఘం ఏర్పడిందన్నారు. సమాజంలో పెరుగుతున్న హింస, మానవీయ విలువల పతనంపై రచయితలు స్పందించాలని పిలుపునిచ్చారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ వర్తమాన సాహిత్యం నేటి సమాజంతో, ముఖ్యంగా యువతరంతో సంభాషించాల్సిన అవసరం ఉందన్నారు. విమర్శలను తట్టుకోలేని పరిస్థితి ఆరోగ్యకరం కాదని, పుస్తకాల అమ్మకాల కంటే ప్రజల గుండెల్లో నిలిచిపోయే సాహిత్యమే గొప్పదని అన్నారు. ఈ సెషన్‌లో పొన్నాల బాలయ్య వందన సమర్పణ చేశారు. రెండో సెషన్‌కు ప్రముఖ కవి బిల్లా మహేందర్ ఆహ్వానం పలుకగా, తెలంగాణ



రచయితల సంఘం జంట నగరాల ప్రధాన కార్యదర్శి డా. బెల్లంకొండ సంపత్ కుమార్ అధ్యక్షత వహించారు. వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ వర్తమానంతో సంభాషించడం ఎంత ముఖ్యమో భవిష్యత్తును వికసింపజేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. దాశరథి, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ వంటి రచయితలు ఇప్పటికీ సమాజంతో సంభాషిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ సాహిత్య చరిత్రను మరింత లోతుగా పరిశోధించాలని, తెలంగాణకు ప్రత్యేక నిఘంటువు రూపొందించేందుకు సమిష్టి కృషి జరగాలని సూచించారు.

కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు బన్న అయిలయ్య తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి 2023 వరకు వచ్చిన కథా సాహిత్యాన్ని విశ్లేషించారు. ప్రభుత్వ పథకాలు, వాటి అమలు తీరు, నిరుద్యోగం, ఉపాధి, రాజకీయాలు, ఎన్నికలు, భూ సమస్యలు వంటి అంశాలు కథా సాహిత్యంలో ఎలా ప్రతిఫలించాయో వివరించారు. కొండపల్లి నిహారిణి ఆప్తవాక్యం పలుకగా, గడ్డం సులోచన వందన సమర్పణ చేశారు. మూడో సెషన్ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైంది. ఇందులో సుమారు 50 మంది కవులు పాల్గొని వర్తమాన సమాజాన్ని ప్రతిబింబించే తమ కవితలను పఠించారు. వర్తమాన సాహిత్య ధోరణులు, తెలంగాణ సాహిత్య ప్రస్థానం, ప్రజాస్వామిక విలువలు, రచయితల సామాజిక బాధ్యతపై విస్తృత చర్చకు వేదికగా నిలిచిన ఈ 12వ వార్షిక సభలు సాహిత్యాభిమానుల్లో నూతన ఆలోచనలకు దారితీశాయి.

నెదర్లాండ్స్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టిన ప్రవాసుల సంబరం

వెల్డోవెన్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 01:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు నెదర్లాండ్స్‌లోని అయిందోవన్ నగరంలో ఘనంగా జరిగాయి. ఉత్సవ్ సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, పర్యాటక--సాంస్కృతిక శాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తెలంగాణ వాసులు పెద్దఎత్తున హాజరై వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.సింగిడి సాంస్కృతిక గౌరవ అధ్యక్షులు, బెక్కెమ్ సురేష్ సారథ్యంలో జరిగిన ఈ వేడుకలు ప్రవాస తెలంగాణ వాసుల సమ్మేళనానికి వేదికగా నిలిచాయి. ఉత్సవ్ సంస్థ అధ్యక్షురాలు దుర్గ భవాని, కార్యదర్శి సాయి ప్రియ, కోశాధికారి నిత్య చైతన్య ఈ కార్యక్రమాన్నిపర్యవేక్షించారు .నిర్వాహకులసమన్వయం, స్థానిక తెలంగాణ వాసుల భాగస్వామ్యంతో కార్యక్రమం సందడిగా సాగింది.స్వదేశానికిదూరంగాఉన్నప్పటికీతెలంగాణ పండుగను సమష్టిగా జరుపుకోవడం ద్వారా ప్రవాసులుతమసాంస్కృతికఅనుబంధాన్నిచాటుకునా న్నరు. బతుకమ్మ వేడుకలు ఒకరినొకరు కలుసుకునేందుకు, మాతృభూమితో అనుబంధాన్ని పంచుకునేందుకు అవకాశాన్ని కల్పించాయి. తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే పండుగను



విదేశాల్లో నిర్వహించడంలో ఉత్సవ్ సంస్థ చొరవ చూపింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఉత్సవ్ సంస్థకు, బెక్కెమ్ సురేష్‌కు, కార్యవర్గ సభ్యులకు, వేడుకల్లో పాల్గొన్న ప్రవాస తెలంగాణ వాసులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ శాఖల సహకారంతో నిర్వహించిన ఈ సంబరం ప్రవాసుల సాంస్కృతిక బంధాలకు అద్దంపట్టింది. అయిందోవన్ లోని తెలంగాణ వాసుల సమష్టి భాగస్వామ్యం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంప్రదాయాలను విదేశీ గడ్డపై కొనసాగిస్తూ, బతుకమ్మ పండుగ విశిష్టతను చాటేలా కార్యక్రమం సాగింది. ఉత్సవ్ సంస్థ ప్రతినిధుల పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక తెలంగాణ వాసులు ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. తమ ప్రాంతీయ సంస్కృతిని గుర్తుచేసుకుంటూ అందరూ కలిసి పండుగ జరుపుకున్నారు. ప్రవాసుల ఐక్యతను ప్రతిబింబించిన ఈ కార్యక్రమం తెలంగాణ సాంస్కృతిక వారసత్వంతో వారి అనుబంధాన్ని మరింత బలపరిచింది.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136